క్లుప్తంగా

డిపో మేనేజర్‌కు సన్మానం



డిపో మేనేజర్‌ను సన్మానిస్తున్న సత్యంగౌడ్

హుజూరాబాద్: హుజూరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా పనిచేస్తున్న శ్రీకాంత్‌ను మానవ విలువల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు సత్యంగౌడ్ శుక్రవారం బస్టాండ్ ప్రాంగణంలో శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఈసందర్భంగా సత్యంగౌడ్ మాట్లాడుతూ...కార్మికుల పట్ల ఆదరణ వారితో కలిసిమెలిసి ఉంటూ వృత్తిధర్మాన్ని సంపూర్ణంగా నిర్వర్తిస్తున్నందుకు జాతీయ స్థాయి సంక్రాంతి పురస్కారం అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రుద్రారపు రామచంద్రం, డిపో టీఐటు వీవీ రెడ్డి, కంట్రోలర్ వి.రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ మహిళా అధ్యక్షులు లావణ్య, పుష్పలత, బీసీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంపత్, విజేందర్, నాయకురాలు లక్ష్మి, రాధ, సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, భిక్షపతి, ఇంద్రసేనారెడ్డి, కిరణ్‌రెడ్డి, ప్రవీణ్, నాగరాజు, కుమార్, వెంకట్ రెడ్డి, ఖలీల్, సదానందం, కుడికాల శ్రీనివాస్, రియాజ్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం



బాండ్ అందజేస్తున్న మిత్ర బృందం

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బలబత్తున వీరస్వామి గతేడాది డిసెంబర్ 1న అనారోగ్యం మృతి చెందాడు. శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయం 1995–96 పదో తరగతి విద్యార్థులు మృతుడి కుటుంబానికి రూ.63 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందజేశారు.

చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలి



మాట్లాడుతున్న నీల కుమారస్వామి

వీణవంక: కల్వల ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలని వీణవంక సర్పంచ్ నీల కుమారస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామంలోని రైతులతో కలిసి ప్రాజెక్టును సందర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నెల రోజుల్లోనే రైతులు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందని, సాగునీరు లేక ఒక్కో రైతు వాగులో బావులు తవ్వడం జరుగుతోందని ఆరోపించారు. మండలంలో వేల ఎకరాలకు సాగునీరందించే కల్వల ప్రాజెక్టు కూలిపోయి ఇన్ని రోజులు గడిచినా కాంగ్రెస్ నాయకులు ఒక్కసారి సందర్శించలేదని, రైతులకు భరోసా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం, అధికారులు స్పందించి రైతుల బాధను అర్థం చేసుకొని సాగునీరు అందించాలని, లేదంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

విద్యార్థికి అభినందన



శ్రీచరణ్‌ను అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన విద్యార్థి వి.శ్రీచరణ్ ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొన్నాడు. ఈసందర్భంగా శుక్రవారం శ్రీచరణ్‌ను అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి అభినందించారు.

లక్ష్యం దిశగా పనులు



గోపాల్‌రావుపేటలో పూర్తి కావస్తున్న విద్యార్థుల భోజనశాల

పాఠశాల	గ్రామం	మంజూరైన నిధులు
జెడ్పీహెచ్ఎస్	గోపాల్‌రావుపేట	రూ. 23,97,437
జెడ్పీహెచ్ఎస్	రామడుగు	రూ. 13,75, 177
జెడ్పీహెచ్ఎస్	రుద్రారం	రూ. 23,99,219
జెడ్పీహెచ్ఎస్	వెదిరకు	రూ. 22,65,487
జెడ్పీహెచ్ఎస్	వెలిచాల	రూ. 22,42,885
ఎంపీపీఎస్	దేశరాజ్‌పల్లి	రూ. 21,14,906
ఎంపీపీఎస్	గోపాల్‌రావుపేట	రూ. 6,43,044
ఎంపీపీఎస్	రామడుగు	రూ.4,26,969
ఎంపీపీఎస్	రుద్రారం	రూ. 5,32,125
ఎంపీపీఎస్	వెదిర	రూ. 16, 09,650
ఎంపీపీఎస్	వెలిచాల	రూ. 5,25,802

- మనఊరు–మనబడికి 11 స్కూళ్లు ఎంపిక
- పూర్తికావస్తున్న పనులు
- రాబోయే విద్యా సంవత్సరానికి అందుబాటులోకి

రామడుగు: విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు పాఠశాలల్లో పలు అభివృద్ధి పనుల కోసం గత ప్రభుత్వం మనఊరు–మనబడి పథకం ప్రవేశపెట్టింది. మండలంలోని 11 పాఠశాలలు మనఊరు–మనబడికి ఎంపికయ్యాయి. నిధులు మంజూరు కావడంతో అధికారులు అభివృద్ధి పనులు చేపట్టారు. కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తి కావస్తుండగా మరికొన్ని పాఠశాలల్లా అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో అధికారులు వచ్చే విద్యా సంవత్సరంలోపు పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడానికి పనులు ముమ్మరంగా చేస్తున్నారు. మనఊరు–మనబడి కింద మంజూరైన నిధులతో పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యంతోపాటు ఇతర పనులను చేపట్టారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాలల్లో విద్యార్థులు కూర్చొని భోజనం చేయడానికి డైనింగ్ హాల్ నిర్మాణంతోపాటు ఇతర పనులు చేస్తున్నారు. రాబోయే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. నిధులు మంజూరైనప్పటికీ కంట్రాక్టర్‌కు డబ్బులు రాకపోవడంతో పనులు నత్తనడకన సాగుతున్నట్లు తెలిసింది. నిధులు పూర్తిస్థాయిలో మంజూరు చేయాలని కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

పనులు పూర్తి చేయడానికి కృషి



మండలంలోని 11 పాఠశాలల్లో పలు అభివృద్ధి పనులకు మనఊరు–మనబడి కార్యక్రమం కింద నిధులు మంజూరయ్యాయి. కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తి కాగా మరికొన్ని పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయి. పనులు త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నాం. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయి.

– అంబటి వేణుకుమార్, మండల విద్యాధికారి, రామడుగు

వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలి



పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



హుజూరాబాద్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో బీజేపీ నాయకులు

రామడుగు: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయనుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. మండలంలోని వెదిర క్రాస్‌రోడ్డులోని వివేకానంద చౌరస్తా వద్ద శుక్రవారం వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాలర్పించారు. నేటి యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. తహసీల్దార్ భాస్కర్, ఎంపీపీ కవిత, తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని బీజేపీ పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేశ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ప్రిన్సిపల్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటి చెప్పిన మహానీయుడన్నారు. ఆయన జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు.

హుజూరాబాద్: వివేకానంద జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు.

మానకొండూర్: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జయంతి నిర్వహించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి, తదితరులు నివాళి అర్పించారు.

గంగాధర: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జయంతి నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన ఏఆర్ అకాడమీ చైర్మన్ లక్ష్మణ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేశారు.

గన్నేరువరం: మండలకేంద్రంలో వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు తిప్పర్తి ప్రవీణ్ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. తహసీల్దార్ భిక్షపతి, ఎంపీపీ మల్లారెడ్డి వివేకనంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఇల్లందకుంట: యువత వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. సీతంపేటలో జయంతి నిర్వహించారు.

చొప్పదండి: పట్టణంలోని వివేకానంద యూత్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, చైర్‌పర్సన్ నీరజ, వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సైదాపూర్: యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలనిఎస్ఐ ఆరోగ్యం అన్నారు. మండలంలోని లస్మన్నపల్లిలో సర్పంచ్ రాములు ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు.



గంగాధర: నివాళి అర్పిస్తున్న కళాశాల సిబ్బంది



గన్నేరువరం: నివాళి అర్పిస్తున్న తహసీల్దార్, ఎంపీపీ



మానకొండూర్: నివాళి అర్పిస్తున్న నాయకులు



గన్నేరువరంలో విజేతలకు బహుమతి అందజేస్తున్న తహసీల్దార్, ఎంపీపీ



ఇల్లందకుంట: వేడుకల్లో పాల్గొన్న బీజేపీ శ్రేణులు

సమాచారం

నేడు విద్యుత్ సరాఫరా బంద్



మానకొండూర్: మండలంలోని చెంజర్ల సెక్షన్ పరిధి చెంజర్ల, కొండపల్కల విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలోని ఆయా గ్రామాల్లో విద్యుత మరమ్మతు పనుల దృష్ట్యా శనివారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకుకరెంట్ సరఫరా నిలిపి వేయనున్నామని ఏఈ రమేశ్ తెలిపారు. మానకొండూర్ సెక్షన్ పరిధి మానకొండూర్, వెల్ది, లింగాపూర్, సబ్‌స్టేషన్‌ల పరిధిలో మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని గృహ, ఇతర వినియోగదారులు సహకరించాలని కోరారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



రామడుగు: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆరోతరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వనజ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో వంద సీట్లకు, అలాగే 7, 8, 9, 10వ తరగతుల్లో ఖాళీలు ఉన్నాయని ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ నెల 12 నుంచి ఫిబ్రవరి 22 వరకు సంబంధిత వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు. అడ్మిషన్ ఫీజు ఓసీలకు రూ. 200, ఇతరులకు రూ.125 చెల్లించాలని, ఏప్రిల్ 1న హాల్‌టిక్కెట్ డౌన్‌లోడ్, 7న ప్రవేశ పరీక్ష ఉంటుందని, మండలంలోని ఐదో తరగతి విద్యార్థులు మోడల్ స్కూల్‌లో ప్రవేశ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మందుబాబుల ఆగడాలు



తిమ్మాపూర్: మండల కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయం సమీపంలోని పల్లె ప్రకృతివనంలో మందుబాబులు ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి. మద్యం సీసాలతో పాటు వివిధ బర్త్‌డే వంటి వివిధ పార్టీలకు ఉపయోగించిన వస్తువులు చెల్లాచెదురుగా పడిఉన్నాయి. పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్నా మందుబాబులు చెలరేగిపోతున్నారు. డ్యామ్‌కు ఆనుకొని ఉండటం, నిర్మానుష్య ప్రాంతం కావడంతో అసాంఘిక కార్యకలాపాలు సైతం జరుగుతున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. పోలీసులు పెట్రోలింగ్ పెంచాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



రామడుగు: ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు



వాగేశ్వరిలో..



పారమితలో...

ముందస్తు సంక్రాంతి వేడుకలు

రామడుగు/తిమ్మాపూర్: రామడుగు మండలంలోని వెదిర గ్రామం పావులోవ్వ బీఎడ్ కళాశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కళాశాల ఆవరణలో విద్యార్థులు అందమైన రంగవళ్లులు వేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు కిమ్స్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ పెర్యాల సాకేత్‌రావు, కాలేజీ ప్రిన్సిపాల్ ఆదినారాయణ, ఏవో సత్యనారాయణ, టీచర్లు పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాల, అలుగునూర్‌లోని పారమిత పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అందమైన రంగవళ్లులు వేశారు. కార్యక్రమంలో చైర్మన్‌లు శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్‌రావు, ప్రిన్సిపాల్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

ఆధ్యాత్మికం

ఇంటింటికీ రాములోరి అక్షింతలు



గంగాధర: అక్షింతలు పంపిణీ చేస్తున్న గ్రామస్తులు

గంగాధర: మండలంలోని కొండన్నపల్లి గ్రామంలో అయోధ్య రాములోరి అక్షింతలను శుక్రవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ముందుగా స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుతో ఇంటింటికి వెళ్లి అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రేండ్ల జమున, రేండ్ల శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని కోరటపల్లి గ్రామంలో రామ భక్తులు రాములోరి అక్షింతల ఊరేగింపు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మేకల ప్రభాకర్‌యాదవ్, ఎడవెల్లి లక్ష్మీకాంతరెడ్డి, జూపాక మునీందర్, పలువురు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని గొల్లపల్లిలో శ్రీరామక్షేత్రతీర్థ ట్రస్ట్ బాధ్యులు అక్షింతలు పంపిణీ చేశారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కందుగుల గ్రామంలో రాములోరి అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా బీజేపీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పానుగంటి కిరణ్, కొండం రాజిరెడ్డి, సంది శ్రీధర్‌రెడ్డి, సంది కోమల్‌రెడ్డి, ముప్పు మహేశ్, అక్కిపల్లి జనార్దన్, బండ మొగిళి తదితరులు ఉన్నారు.

ఆలయానికి విరాళం

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామం శ్రీమానసాదేవి ఆలయానికి గ్రామానికి చెందిన సింగిరెడ్డి లచ్చిరెడ్డి, భాగలక్ష్మి, శ్రీజ, శ్రీకర్‌రెడ్డి రూ. 63 వేల విరాళం శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. శ్రీకర్‌రెడ్డి విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నాడు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు బద్దం నర్సింహారెడ్డి, చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మామిడాల నాగసాయి శర్మ, డైరెక్టర్లు కర్నె చంద్రయ్య, బద్దం రాజేశ్వర్‌రెడ్డి, సింగిరెడ్డి లచ్చిరెడ్డి, ఆలయ కోశాధికారి లక్ష్మీనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

దాతల సహాయంతో ఆలయం పునరుద్ధరణ

శంకరపట్నం: దాతల సహాయంతో మండలంలోని



రామడుగు: కోరటపల్లిలో శ్రీరామభక్తులు

మొలంగూర్‌లో పురాతన వీరభద్రస్వామి ఆలయం పునరుద్ధరణ పనులు కొద్ది నెలలుగా జరుగుతున్నాయి. ఆలయ నిర్మాణంతో పాటు ప్రహరీ పనులు పూర్తిదశకు చేరుకున్నాయి. ఫిబ్రవరి 26న స్వామివారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు గంగాధరశాస్త్రి తెలిపారు.

వైభవంగా 'కూడారై' మహోత్సవం

జమ్మికుంట: పట్టణంలోని శ్రీవెంకటాద్రినగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కూడారై గంగాళ మహోత్సవం, పాయస నివేదన కార్యక్రమాన్ని అర్చకులు కృష్ణామాచార్యులు, వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనాడు గోదాదేవి ఆచరించి సమర్పించిన కూడారై ఉత్సవం ఆనావాయితీగా భక్తులు నోము కొని స్వామికృపకు పాత్రులు అయ్యారని వేద పండితులు తెలిపారు. అనంతరం అమ్మవారికి లక్ష తులసి, కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేంద్రగుప్తా, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీగోదారంగనాథస్వామి కల్యాణం

రామడుగు: మండల కేంద్రంలోని శ్రీగోదారంగనాథస్వామి కల్యాణ మహోత్సవం వేదపండితుల ఆధ్వర్యంలో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది.సిరిహోలు వింధ్యసుదర్శన్‌రావు దంపతుల ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పంజాల ప్రమీల, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు రంగనాథస్వామి కల్యాణం

హుజూరాబాద్: పట్టణంలోని శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో శనివారం గోదారంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరాచార్యులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం ఆరు గంటలకు తిరుప్పావై సేవ, పల్లకి సేవ, ఉదయం 11 గంటలకు స్వామివారి కల్యాణం, అన్నవితరణ ఉంటుందని తెలిపారు. కల్యాణంలో పాల్గొనే భక్తులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.



హుజూరాబాద్‌రూరల్: కందుగుల గ్రామంలో..



గన్నేరువరం: విరాళం అందిస్తున్న దాతలు

రైతుల అభివృద్ధికి తోడ్పడాలి

జమ్మికుంట: వ్యవసాయ విద్యార్థులు నూతన వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక నైపుణ్యాలతో రైతుల అభివృద్ధికి తోడ్పడాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం వరంగల్ మాజీ సంచాలకుడు డాక్టర్ చేరాలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కేవీకేలో మల్లారెడ్డి యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థులు, కేవీకే శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో వ్యవసాయ ప్రదర్శన, జాతీయ యువత దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని సులువుగా అర్థం చేయడంతో అధిక దిగుబడి, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కేవీకే సీనియర్ శాస్త్రవేత్త వెంకటేశ్వర్‌రావు, మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల ఆచార్యులు డాక్టర్ శివశంకర్, శాస్త్రవేత్తలు మహేశ్, శ్రీనివాస్, విజయ్, రైతులు, డీలర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చేరాలు

24న ఇసుక వేలం

ఇల్లందకుంట: తహసీల్దార్ కార్యాలయంలో ఆవరణలో ఇటీవల సీజ్ చేసిన ట్రాక్టర్ ఇసుకకు ఈ నెల 24న ఉదయం పదకొండున్నర గంటలకు బహిరంగవేలం నిర్వహిస్తున్నట్లు నయాబ్ తహసీల్దార్ వరలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఆసక్తిగలవారు శనివారం నుంచి 23 తేదీ వరకు తహసీల్దార్ పేరున డీడీ తీయాలని, ధర రూ.1650 నిర్ణయించామని పేర్కొన్నారు.

'అవమానించడం తగదు'

చొప్పదండి: వివేకానంద జయంతి ఉత్సవాలకు పిలిచి అవమానించడం తగదని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. వివేకానంద చౌరస్తాలో వేడుకలకు హాజరుకాగా ఎంపీపీ, తదితరులు వస్తున్నారని వేచి ఉండాలని చెప్పిన నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ రాగానే రవిశంకర్‌తోపాటు వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ద్వారా విగ్రహానికి పూలమాల వేయించారని, పట్టణంలో ప్రథమ పౌరురాలిగా కార్యక్రమానికి హాజరయ్యానని, వేడుకలకు ముందుగానే హాజరైనా విగ్రహానికి దండ వేయడంలో తనకు తగిన గుర్తింపు ఇవ్వక పోవడం బాధాకరమన్నారు. యువతకు ఆదర్శప్రాయుడైన వివేకానందుడి జయంతి ఉత్సవాల్లో కూడా రాజకీయాలు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్



గంగాధర: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశామని ఎస్సై పుల్ల అభిలాశ్ తెలిపారు. రామడుగు మండలం నుంచి గంగాధర మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామానికి ఇసుక తరలిస్తుండగా గ్రామ శివారులో పట్టుకున్నామని, ట్రాక్టర్లను సీజ్ చేయడంతో పాటు డ్రైవర్లపై కేసు నమోదు చేశామన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

వీణవంక: ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరిని పట్టుకొని శుక్రవారం కేసు నమోదు చేశామని ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు. మండలంలోని ఎల్బాక గ్రామ శివారులో వేగురుపల్లి మానేరు వాగు నుంచి ట్రాక్టర్ ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకున్నామని, అనుమతులు లేని కారణంగా ట్రాక్టర్ డ్రైవర్, యాజమానులపై కేసు నమోదు చేశామని, మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.